# పారిజాతం

**—వాఘిరా**

"హౌరా నుండి మద్రాస్ పోవు జనతా ఎక్స్ ప్రెస్ మరికొన్ని నిముషములలో మూడవ నెంబరు ప్లాట్ ఫాం నుండి బయలుదేరుటకు సిద్ధముగా యున్నది" అన్నది మైక్ లో అనౌన్స్ మెంట్. వెళ్ళవలసిన వారంతా లోపలికి ఎక్కేశారు. వీడ్కోలు యివ్వడానికి వచ్చినవారు కిటికీల దగ్గర, గుమ్మాల దగ్గర నుంచుని మాట్లాడుతున్నారు. కిటికీ ప్రక్కగా పారిజాతం. కళ్ళల్లో తడి. కిటికీ అంచున నా చేతిపై పారిజాతం అరచేయి. చెమ్మగిలిన ఆ చేతిలో వెచ్చదనం. భాషకు అందని భావాలెన్నో ఆ స్పర్శలో అర్థంకాని బాంధవ్యానికి ఆత్మీయతకూ భాష్యం చెబుతూ నరాల దాగిన చైతన్యం. ఆ క్షణం జారిపోతుందేమో. పారిపోతుందేమో నన్న భయం. పోగొట్టుకోబోతున్న దేన్నో కాపాడుకోవాలన్న ఆర్తి. పట్టుకోవాలన్న తపన ఆ కలయిక. ఆ బిగింపు శాశ్వతం అయితే. కాదూ కాకూడదంటూ రైలు కుదుపుతో కదిలింది. చేరువ కాబాలని ప్రయత్నిస్తున్న చేతులను దూరంచేస్తూ రైలు వేగం అందుకుంది. దూరమైపోతున్న ఆ వైపు చూసే శక్తిలేక మసకేసిన కళ్ళతో మొగము తిప్పుకున్నాను. రైలు వెళ్ళిపోయింది. పట్టాలు మిగిలిపోయాయి. కలల్లో మిగిలిపోయిన గతంలాగ... భీమ్లీకడలి అంచున చేరి ఎగిరి జారిపోయే అలలాగ కరిగిపోయిన ఆ గతం... అందులో నాకు మిగిలిన అందమైన కల పారిజాతం.

కమ్మనైన ఆ కధ పారిజాతం.

అందమైన కడలి. హాయిగొలిపే మెత్తటి ఇసుకదిబ్బలా మత్తెక్కించే కొండగాలి... కలిస్తే భీమ్లీ అవుతుందనే వాడు కవి హృదయంగల మా మిత్రుడొకడు కాలేజీ రోజుల్లో. కవి హృదయం మాటెలా వున్నా చూడతగిన ప్రదేశాలన్నిటినీ వీలయినంతవరకూ చూచి ఆనందించాలనేది నా ఆశయం. విశాఖలో చదువుతున్న ప్రతివాడు పిక్నిక్ అనో మరొకటనో అనకులోయ అందాలు భీమ్లీ ఒబ్బుమట్టి దిబ్బలూ చూడకుండా వెళ్ళడు. కాని నాకా రోజుల్లో ఆ అవకాశం రాలేదు. విద్యార్థి దశ దాటాక సీతామహాలక్ష్మితో పెళ్ళి... పిల్లలు. సంసారం. మామ దగ్గర కొలువు... ఆ సాగరంలో నా సౌందర్యాభిలాష భీమ్లీ చూడాలన్న కోరిక మరుగున పడిపోయాయి.

మళ్ళీ ఇన్నేళ్ళకు మామ భీమ్లీలో కాంట్రాక్టు ఒప్పుకొని "భీమ్లీ వెళ్ళాలోయ్" అనగానే మనసు ఉత్సాహంతో గంతులేసింది. పిత్రుడు సృష్టించిన అందాలు తిననున్నందు మేడలాగా చిరకాల వాంఛితం నెరవేరబోతున్నందుకు హేపీగా ఫీలయ్యాను. సీత మటుకు అదోలా పెట్టింది మొఖం. మీకక్కడ పాలూ నీళ్ళూ ఎవ్వరు గండి తిండీతిప్పలూ మాట ఏమిటండీ

"అక్కడ ఉండబోయ్యేది నీ మొగుడొక్కడే కాదు. లక్షా తొంభై మంది ఉన్నారు ప్రజలు"

> మామధ్య ఆత్మీయత పెరిగినకొద్దీ నాలో ఒక చిత్రమైన భయం కూడా పెరగసాగింది. ఆమె నాకు దూరమైపోతుందేమోనన్న భయం. నాగురించి ఆమెకు తెలిసింది కొంతవరకే. ఇంజనీరుననీ, కాంట్రాక్ట్సు చేస్తానని....

విసుక్కున్నాడు వాళ్ళబ్బాయి.

సీతామహాలక్ష్మితో సౌందర్యయాత్ర చేస్తే బాగుంటుందనిపించి "నువ్వూరా సీతా! అవూరు చాలా బాగుంటుంది. చక్కగా కొన్నాళ్ళుండొచ్చు ప్రశాంతంగా" అన్నాను ఆనందపడుతూ.

"ఏం బాగు? నా మొఖం! చేపలకంపూ, రొజ్జగాలీ... నాకు చిరాకు బాబూ... అయినా పిల్లల చదువులు చెడిపోతాయి. నేరావడం కుదర్దు" అంది.

ఇక ఒంటరిగానే మామ చెప్పిన ముహూర్తానికి మూటాముల్లె సర్దుకుని భీమ్లీ ప్రయాణమయ్యాను. తొలిసారి అడుగుపెడుతున్న అతిధినని కాబోలు చల్లగాలి స్వాగతం చెప్పింది. భీమ్లీలో నా రోజులు కూడా అంత చలగానూ గడిచిపోతాయనిపించింది. అలా అనిపించడానికి కూడా కారణం లేకపోలేదు. నేను ఇంజనీరును. ఒకపనికి సంబంధించినంతవరకు అది ఎంత ఉత్తమంగా ఉండాలో చూడటం నా కర్తవ్యం, నా వృత్తి నైతికధర్మం. ఇకపోతే సీతను పెళ్ళాడినందున నాన మామకు. ఆయనగారి ఆ సిపాసులకు. కాంట్రాక్టు వ్యాపారానికి వారసుడిని. ఆ వ్యాపారాన్ని నష్టం రాకుండా తగు మాత్రపు లాభాలతో నిర్వహించడమనేది నా బాధ్యత. అటు ఇంజనీరుగా నా కర్తవ్యానికి ఇటు మామకు అల్లుడుగా నా బాధ్యతకూ సమన్వయం కుదుర్చుకొని మధ్యమార్గంలో పోవడం పెద్ద కష్టమైన పనేమీ కాదు కాని మామ మటుకు అంగీకరించడు. ఆయన నూటికి నూరుపాళ్ళు వ్యాపారి. ఈతగింజవేసి తాటిగింజ లాగాలనేది ఆయన పాలసీ. తోటివాళ్ళంతా ఒకటికి నాల్గింతలు లాభాలు గడిస్తున్నప్పుడు కొద్దిపాటి లాభాలతో తృప్తిపడవలసిన అవసరం ఏముందంటారు కాని. ఇసుకతో తాళ్ళు పేనైనా నూటికి నూరుపాళ్ళూ లాభాలే గడించాలంటే అందుకే నా మనస్సు అంగీకరించదు. ఈ విషయంలో మామకూ నాకు తగవులు తప్పనిసరి. అలా అని చిలిపివ్వాలేని వాడిని చేరదీసి చదువు చెప్పించి పిల్లనిచ్చి పిల్లతోబాటు వ్యాపారాన్ని చేతపెట్టిన మామను కాదని బయటకు పోనూలేను. ఇకపోతే సీతకు నా నిర్ణయాలపైన కంటె వాళ్ళ బాబు సామర్థ్యంపైనే ఎక్కువ విశ్వాసం. ఆమె నన్ను సమర్థించదని నాకో చిన్న కినుక. నిజానికి అది ఆమె తప్పుకాదు సమన్వయం కుదరని విలువల మధ్య పుట్టే రాపిడి అది. ఫలితంగా మానసికమైన ఒంటరితనం. అశాంతి తప్పనిసరి అయ్యాయి జీవితంలో. భీమ్లీలో దిగగానే పలుకరించిన పిల్లగాలి కొంతకాలం ఆ అశాంతి సంఘర్షణా దూరం కాగలవన్న నమ్మకాన్ని కలిగించింది.



మామ నా కోసం ముందరే వాసం గాసం ఏర్పాటు చేసి వుంచాడు. ఊరికు వెళ్ళే దారిలో కొత్తగా కట్టిన క్వార్టర్స్‌లో నివాసం. హోటల్ నుండి భోజనం తీసుకు రావడాన్కి, ఇతర తా పనులకి గంగరాజు అనే మనిషిని ఏర్పాటు చేశాడు మామ. కాంట్రాక్ట్ తీసుకున్నది ఒక స్కూలు బిల్డింగ్. ఆ స్థలం నా క్వార్టర్స్‌కు దగ్గరలోనే ఉంది. అన్నీ ఏర్పాట్లూ ముందరే జరిగిపోవడంవల్ల వస్తూనే పనిలో దిగిపోయాను. ఏది ఎక్కడ ఎలా చేయాలో నిర్ణయంచేసి పనివాళ్ళకి పురమాయించేను. రోజంతా నా పర్యవేక్షణలో పని. సాయంత్రం అయిదు దాటాక ఏ పరిస్థితులలోను పని జోలికి పోకూడదని నేనో రూల్ పెట్టుకున్నాను. భీమిలో గడిపే సాయంత్రాలన్నీ వాటి పూర్తిగా నా స్వంతం చేసుకోదలిచాను. నేనొక్కడినీ మరో తోడూ చింతా లేకుండా ప్రశాంతంగా ఆ డపాలని మూలల్లో దాగివున్న అందాలను నిశ్శబ్దంగా అన్వేషించాలని, ఆ అనుభూతిని ఆస్వాదించాలని... అదో తృష్ణ... తపన

సాయంత్రం క్వార్టర్స్‌కు రాగానే కాస్త సేదదీరి మెల్లిగా బయలుదేరేవాడిని. అస్తమిస్తున్న సూర్యుడి నారింజరంగు కిరణాలు అలలతో కలిసి కాళ్ళను తడుపుతుండగా అలా సముద్రపు ఒడ్డునే నడుస్తుంటే తెలియకుండానే చీకటిపడిపోయేది. మరి ఆ చిరుచీకట్లలో ఇసుకదిబ్బల మీద హాయిగా చేరగిలితే... కొండమీది కోవెల సన్నాయి కొబ్బరిచెట్ల మీదుగా గాలిలో తేలుతూవచ్చి ప్రాణాన్ని ఏ సుదూరప్రాంతాలకో తీసుకొనిపోయేది. ఇంతలో సముద్రంమీద కలకలం... వెన్నెల రాకతో పైన చంద్రుడు పూవులా వెలిగిపోతుంటే అలలపై జరీ అద్దకపు చీరలుగా పరచుకునే ఆ కాంతులు... పడిలేచే కెరటం... కెరటం లోపల చీకటి, పైన వెన్నెల, వెలుగు నీడలను కల్పిస్తుంటే... పరికించడం, ఎంతగొప్ప అనుభవమది! అంత వెన్నెల్లోనూ మినుకు మినుకుమని మెరిసిపోతూ దూరంగా చేపలవాళ్ళ పడవల్లో దీపాలు.. దూరాకాశ వీధుల్లో తారాదీపాల్లా... ఆ పడవ సరంగుల పిలుపులు పలుకరింపులు, పదాలు, పాటలు... ఉండుండి గాలిలో తేలిపోతూ... చెవి సోకుతూ ...అదో అద్భుతమైన ప్రపంచం.

అందాల వేటలో కాలం గడుపుతున్న ఆ రోజుల్లోనే తొలిసారిగా పరిచయమైంది పారిజాతం. సముద్రపొడ్డున గవ్వలు యేరడం నా చిన్ననాటి సరదా. పెద్ద ఆల్చిప్ప దొరికితే, ఏదో అపురూపమైన రత్నం దొరికినంత సంబరం. రాళ్ళకూ రవ్వలకూ తేడా తెలిసే వయసొచ్చినా, సముద్రం చూడగానే పాత అలవాటు పైకొచ్చింది. తీరంలో నడుస్తూ అప్పుడే కొట్టుకొచ్చిన శంఖాన్ని పరిశీలిస్తున్న నాకు ఒక ముసలి జాలరితో కలిసి వస్తూ ఆమె కనిపించింది

"గవ్వలు కావాలేటిబాబూ...నాకాడ పెద్ద గవ్వలున్నాయి" అన్నాడు నా చేతిలో శంఖం చూసిన జాలరి తన సంచీలోనుండి కొన్ని పెద్ద పెద్ద గవ్వలనుతీసి చూపుతూ. అవి నిజంగానే బాగున్నాయి. కాని నాకెందుకో అవి కావాలనిపించలేదు. నామౌనాన్ని మరోలా అర్థంచేసుకున్న జాలరి "మీకిష్టమైనంతే యిప్పించండి నాసింతెన్జెప్పను" అన్నాడు

"అదికాదు" అంటూ నసుగుతున్న నన్ను జూసి "గవ్వల్లాంటివి ఎవరికివారు ఏరుకుంటేనే బాగుంటుంది తాతా కొనుక్కోవా నిపించదు" అందామె.

నాకే స్పష్టంగా తెలీని నా భావాన్ని ఆమె అంతలా చదివినట్లుగా ఎలా చెప్పగలిగింది! మనస్సువిప్పి చెప్పినా అర్థంచేసుకోనివారేనే ఎక్కువగా చూసిన నాకు ఆమె పరమనోంగితజ్ఞత ఆశ్చర్యాన్ని కలుగజేసింది. నేను తేరుకునేలోగానే

వాళ్ళిద్దరూ అక్కడనుండి వెళ్ళిపోయారు ఆ తిరువాత చాలారోజులు ఆమెను అదేసమయంలో అదే దారిన చూశాను మెల్లగా కుదురుగా నడచివచ్చే ఆ పాదాలు. ఆపై సముద్రంలోని అలల్లా గాలికి అందంగా కదిలే ఆమె చీరకుచ్చెళ్ళ మడతలు భీష్మి అందాల్లో ఒక భాగమయిపోయాయి

ఆరోజు సాయంత్రం ఇంకా సూర్యుడు అస్తమించకముందే, నా షికారు సగంలో ఉండగానే మబ్బులు కమ్ముకువచ్చాయి హడావుడిగా సన్నగా చినుకులు ప్రారంభమయ్యాయి. త్వరగా వెళ్ళాలన్న ఉద్దేశ్యంతో రోజూ వెళ్ళేదారిన కాకుండా. దగ్గరదారని పాతలైట్ హవుస్ వైపుగా బయలు దేరాను. ఆమెకనుపించింది, సముద్రానికి ఎదురుగా ఉన్న ఆ యింటి వరండాలో నుంచుని వర్షాన్ని పరికిస్తూ. పెద్దదవుతున్న వర్షంలో హడావుడిగా నడుస్తున్న నన్ను తమయింట్లోకి ఆహ్వానించింది.

సముద్రానికి అభిముఖంగా. ఎంతో అందంగా ఉన్నదాయిల్లు ముందు చక్కగా పెంచబడినతోట ఇంట్లో అందంగా అమర్చబడిన వస్తువులు ఆ యింటివారి ఐశ్వర్యాన్నేకాక అభిరుచినికూడా తెలియజేస్తున్నాయి. ఇల్లంతా త్రిప్పిచూపిందామె ముఖ్యంగా మేడమీదిగది నన్ను ఆకర్షించింది. ఎన్నో పుస్తకాలు...నేను చదవాలనుకున్నవి. చదవలేకపోయినవీ ఎన్నెన్నో...ఆ గది ముంగిట సన్నజాజి పందిరిక్రింద వానకు రాలిన పూల వాసన వాన కురిసిన నేల పరిమళంతో కలిసి మత్తుగా ఉంది. అంత యింటిలోనూ ఆమె, ఆమెతోపాటు ఒక అరవపిల్ల మాత్రమే ఉంటున్నారు పారిజాతం...అదే ఆమె తండ్రి తమిళ దేశస్థుడు. భీష్మి అందానికి మెచ్చుకుని అక్కడే స్థిరపడిపోయాడు. నాలుగేళ్ళక్రింకట ఆయన చనిపోగా ఉద్యోగరీత్యా తమిళనాడులో స్థిరపడ్డ ఆమె అన్న ఈ అరవపిల్లను ఆమెకు తోడుగా ఉంచాడు సౌందర్యాభిలాషి అయిన తండ్రి కావటం వల్లనో ఏమో ఒక అపూర్వమైన అభిరుచి, కళాత్మక హృదయం కలసికట్టుకున్న కుటీరంలా ఉందాయిల్లు ఆమె స్వభావంలో నేను చూసిన విలక్షణతకు అందమైన ఆ ఇంటి పరిసరాలే దోహదం చేశాయేమో అందంగా జీవించడం కూడా ఒక కళే అయితే అందులో ఆమె నేర్పరి

ఆరోజు ఆ యింటనే గడిపిన ఆ చల్లని సాయంత్రం అనుభూతిలో అంతవరకు నేనెరుగని కొత్తకోణాలను దర్శింపజేసింది. స్పందనలకు ప్రతిగా స్పందించగల తోడు దొరికినప్పుడు జీవితం ఎంత అద్భుతంగా ఉండగలదో తొలి సారిగా తెలియవచ్చింది నాకు.

నాటినుండి నా సముద్రపుఒడ్డు షికార్లకు ఆమె యిల్లు కేంద్రమైంది పారిజాతం సాన్నిహిత్యంలో ఏదో ఇది అని చెప్పలేని ఆనందం కలుగుతుండేది ఆమె చాలా అందమైనది. కాని ఆ అనుభూతి, ఆ యిష్టత ఆమె అందానికి సంబంధించినది కాదు ఆమె చాలా తెలివైనది కాని ఆమె సాన్నిహిత్యంలోని ఆకర్షణ ఆమె మేధస్సుయొక్క అభిశంస కాదు ఎప్పుడో చిన్నతనంలో తేడాలు తెలియని వయస్సులో నేస్తంతో కలసి కాగితపు పడవలు నాలిననాటి ఆనందపు అనుభూతి అది ఆకలి వేస్తే ఆటకంటే చెంమిలో ఒకటి తియ్యదనమే విలువగా తోచే ఆ రోజుల స్నేహపు పరిమళం...కేవలం అనుభవాలను అనుభూతులను మాత్రమే సమంగా పంచుకుని ఆనందించే ఆ మనస్థితి మళ్ళీ చాలా యేళ్ళతరువాత పారిజాతం సన్నిధిలో సిద్ధించింది ఇష్టమైనదేదయినా అమితంగా తింటే దానిగంచి సన్నగిలి పోవడమనేది లోకంలో రివాజు కాని పారిజాతంతో స్నేహం ద్రాక్షసారాయిలా పాత బడిన కొద్దీ తీయనై పోయింది.

మామధ్య ఆత్మీయత పెరిగినకొద్దీ నాలో ఒక చిత్రమైన భయంకూడా పెరగసాగింది ఆమె నాకు దూరమైపోతుందేమోనన్న భయం. నాగురించి ఆమెకు తెలిసింది కొంతవరకే నేను ఇంజనీరునని, కాంట్రాక్ట్సు చేస్తానని. నా వాళ్ళు విశాఖలో ఉన్నారని నా భార్య గురించి పిల్లల గురించి ఆమెకు తెలియదు మొదట్లో ఆ ప్రసక్తి రాలేదు ఆ తరువాత కాలం గడిచినకొద్దీ నేనే దాన్ని దాటవేస్తున్నానేమోననిపించింది. మరి కొన్నాళ్ళు గడిచాక నేను దాన్ని దాచడానికి కావాలని ప్రయత్నించాను. దానికి కారణం నాలో పెరుగుతున్న భయం పారిజాతం పెళ్ళికాని ఆడపిల్ల ఆమె నాపై ఏం ఆశలు పెంచుకుంటున్నదో నేనెరుగను. నాకు వివాహమైందని తెలిస్తే ఆమె నన్ను దూరంగా ఉంచడానికి ప్రయత్నిస్తే ఆమె స్నేహం ఆప్యాయత నాకిక దొరకవు అది నేను భరించలేను. పారిజాతాన్ని మోసంచేస్తున్నానేమోనని ఒకమూల బాధ అయినా ఆమెను ఎట్టి పరిస్థితులలోను వదులుకోలేని అసహాయత ఆమె అయినా ఆ విషయాలగురించి ఎన్నడూ అరచి ప్రశ్నలడుగలేదు అది ఆమెకు నాపై ఉన్న నమ్మకం కావచ్చు ఆమెలోని సంస్కారంకావచ్చు నా వెనకా ముందూ ఏమిటో అడగకుండానే ఆత్మీయత పంచిన ఆమె సంస్కారాన్ని అభినందించడానిక్కూడా అర్హతలేనివాడిని నేను. ఒక వంక ఆమెతో చెలిమి వదులుకోలేని ప్రలోభం. మరొకవంక ఆమెను మోసంచేస్తున్నానన్న 'గిల్టీ' ఫీలింగు. విచిత్రమైన పరిస్థితి అది.



## లేదు


రైలులో బందిపోటు దొంగలు పడ్డారు

"మర్యాదగా మీ దగ్గరున్నదంతా ఇచ్చేయండి" అన్నాడు దొంగల నాయకుడు.

"కాస్త మెల్లగా అనండి సార్. నా దగ్గర రైలు టిక్కెట్ కూడాలేదు" అన్నాడు సింహాచలం

—జాకీర్ హుస్సేన్ (డోర్నకల్)

నిర్వచనం —మల్లిక్





## ఏడుపు

రోడ్డుమీద ఏడుస్తున్నాడు చంటి

"ఏం బాబూ? ఎందుకు? అడిగాడో పెద్ద మనిషి

"మా అమ్మ ఇచ్చిన అర్ధరూపాయి పడిపోయింది. ఇంటికెడితే కొడుతుంది" అన్నాడు చంటి.

"ఈ అర్ధరూపాయి తీసుకో. ఇంటికెళ్ళు" అని ఇచ్చాడా పెద్దమనిషి. ఆయన నాలుగడుగులెయ్యగానే చంటి మళ్ళీ ఏడుపు మొదలెట్టాడు

"మళ్ళీ ఎందుకేడుస్తున్నావ్?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"ఈ విషయం మా అమ్మకు చెబితే రూపాయి పోయింది అని ఎందుకు చెప్పలేదు అని కొడుతుంది" అన్నాడు చంటి.

—పి. ఆంజనేయులు (శింగనమల)

ప్రతి నాటకానికి ఒక తెర వాలుతుంది యెప్పుడో కాని ఆ ముగింపు అంత త్వరగా వస్తుందనుకోలేదు ఆరోజు ఆదివారం విశాఖ వెళ్ళి వచ్చేసరికి చీకటిపడింది. గంగరాజు వూళ్లోకి వెళ్ళాడు భోజనం తేవడానికి. వెళ్తూ వెళ్తూ వాడి కోసం మామ పంపిన మందు అడిగి మరీ పట్టుకెళ్ళాడు ఇంట్లో పడేసివస్తానని గంగరాజు తేబోయే భోజన కోసం యెదురుచూస్తూ వూరి నుండి తెచ్చుకున్న సామాన్లు సర్దుకుంటున్నాను ఇంతలో అనుకోకుండా పారిజాతం, ఆరవపిల్లా.. నా ముంగిట్లో అంతకు ముందు ఒక వారంరోజులుగా నేను ఆమె యింటివైపు వెళ్ళలేను పని వత్తిడివల్ల ప్రయాణంవల్ల కొండమీదిగుడికి వెళ్ళివస్తూ దారిలో నా గదిలో దీపం వెలగడంచూసి ఆగింది పారిజాతం. ఆమెను చూడగానే అనిపించింది ఈవారం రోజులూ నేనెంత 'మిస్' అయ్యానో అదే అంటే ఆమె నవ్వింది.

"సముద్రం ఎప్పుడూ గోంగోంగా ఘోష పెడుతూంటుంది ఎందుకో తెలుసా?"

"దాని గోలేమిటో నాకు యెప్పుడూ అర్థంకాదు" ఒప్పేసుకున్నాను నేను

"పోనీ ఇది చెప్పండి. ఒక్కోసారి సముద్రం తపస్సు చేసుకునే ఋషిలా మౌనంగా శాంతంగా ఉంటుంది—ఎందుకని?"

"అజ్ఞానిని అదీ తెలీదు".

"అయితే లాభంలేదు మీలాంటి వారికోసమే సముద్రం ఘోషిస్తుంది కదా

"నా మౌనం అర్థం చేసుకుంటేనే గాని, నా భాషా భావమూ అర్థం కావు" అని

నాకిప్పుడర్థమయింది. వెలుగు తెలియాలంటే చీకటి, ఆనందం అర్థం కావాలంటే బాధా అనుభవం కావాలని.

నాకు మరింతగా స్పష్టమైంది ఆమె నాకు కావాలని. నేనెంతకూ తెలుసుకోలేని స్వార్థం ఇంకా ఇంకా ప్రవేశిస్తోంది నాలో. ఆమె...ఆమె చెలిమి చైతన్యమూ అన్నీ నా స్వంతం కావాలని. ఆమె కోసం దేన్నయినా ఎదిరించాలన్న తలంపు నన్ను ఏదో సాహసంలో ఉద్వేగంలో ముంచి వేసింది. భావనలోని బలమేమో కాని పవర్ కట్ గదిని చీకటిచేసింది. చల్లటి చీకటిలో ఆమె చేతుల వెచ్చదనాన్ని తొలిసారి చవిచూశాను. దూరంగా అడుగుల సవ్వడి. నేను మళ్ళీ ఈ లోకంలోకి వచ్చాను లైటు వెలిగింది. దూరంగా గంగరాజు తూలుకుంటూ భోజనం తెస్తున్నాడు. మందు మీదున్నాడు ఈమెను ఈ సమయంలో ఇక్కడ చూస్తే వాడు ఏం అసభ్యంగా ప్రవర్తిస్తాడోనని భయపడ్డాను అనుకున్నంతా అయింది

"అమ్మగారెప్పుడొచ్చారు బాబూ?" వస్తూనే ఆమెను చూస్తూనే వాడడిగిన ప్రశ్న. నిశ్చేష్టుడనయిపోయాను

అమాయకంగా చూసింది పారిజాతం "ఎవరతను? అమ్మగారెవరు?" ఇవి ఆమె అడగని ప్రశ్నలు

నేనేమీ జవాబు చెప్పకపోయేసరికి లోపలకొచ్చాడు గంగరాజు. క్యారియర్ లోపలపెడ్తూ "అమ్మా మీరెప్పుడొచ్చారు?" అంటూ పలుకరించాడు.

వెలుగులో గంగరాజును చూసిన పారిజాత మొఖం భయంతో పాలిపోయింది. కళ్ళు చికిలించి చూసి గంగరాజు "నువ్వా పారిజాతమ్మా!" అన్నాడు. తాగి ఉన్న వాడి కళ్ళు మరింత ఎఱ్ఱబడ్డాయి.

"ఏం బుల్లీ...ఈ అయ్యెంటబడ్డావ్. మా అయ్యా రాంసెంద్రుడంటోడు. సీతమ్మ లాంటి ఆలి...సక్కటి బిడ్డలు...ఈన్ని సెడిపేత్తే... ఐలే...ధూ తెరి...నాశనమైపోతావాలే...." ముద్దమాటలు గప్పున మందు కంపు. ఇందాక నేనిచ్చిందే


ఆమె వణికిపోతోంది భయంతో. అరవ పిల్ల ఆమె చెయ్యి పట్టుకుని లాక్కుపోయింది నే పిలుస్తున్నా వినిపించుకోకుండా.

గంగరాజు నా గద్దింపులు లెక్కచేయకుండా ఇంకా అరుస్తూనే ఉన్నాడు. "నీకు తెల్దుబాబూ... ఎఱ్ఱగా బుఱ్ఱగా ఉన్నాదే...ఈ బుట్టబొమ్మ... ఇది జాలారి గుంట బాబూ. దీని తల్లి ఆ అయ్యంగోరు బాబుని సెడిపింది. ఇది నిన్ను సెడిపాలని సూస్తా వుంది. దీని మాయలో పడకుబాబూ... నా నబద్ధం సెప్పటంలేబాబూ" అంటూ అరుస్తున్నాడు.

ఒక గంటకు ముందు నాలో ఉన్న ఆనందం అంతా ఆవిరయిపోయింది. మతిపోయిన వాడిలా కూలబడిపోయాను. అయిపోయింది. నేనిన్నాళ్ళూ ఏం భయపడ్డానో అదే జరిగిపోయింది. నావంచన ఆమెకు తెలిసిపోయింది ఇక ఆమెకు నా మొఖ

వెళ్ళింది

—మల్లిక్



మెలా చూపించగలను? దుఃఖం. అసహాయత. గిల్టీ ఆ మానసిక వేదన. అంతకు ముందు వానలో తడవడం అన్నీ కలసి తెల్లారేసరికి బాగా జ్వరం పడిపోయాను. నాకు జ్వరం అనగానే గంగరాజు భయపడిపోయాడు. వెంటనే టాక్సీ మాట్లాడి యింటికి ప్రయాణం కట్టించేడు నన్ను. గత రాత్రి తన ప్రవర్తనకు సిగ్గుపడ్డాడు. అయ్యగారితో చెప్పొద్దని బతిమాలాడు. వాడి బాధ యేలావున్నా, వాడి మాటల్లో అంతకు ముందు తెలియని వివరాలు చాలా తెలిశాయి నాకు. పారిజాతం వాడు చెప్పినట్లు నిజంగా జాలరి వాళ్ళపిల్లే. ఆమె తల్లి జాలరి కుటుంబాలకు చెందిన స్త్రీ. ఏదో పనిమీద భీమ్లీ వచ్చిన పారిజాతం తండ్రి ఆమె సౌందర్యానికి ఆకర్షితుడై ఆమెను పెళ్ళి చేసుకున్నాడు. అక్కడే స్థిరపడిపోయాడు. కానీ పారిజాతం పుట్టిన కొద్ది రోజులకే ఆమె తల్లి చనిపోయింది. ఈ పెళ్ళితో తన మొదటి భార్యకూ, కొడుకుకూ దూరమైపోయిన పారిజాతం తండ్రి మళ్లీ తన వారికి చేరువకావడానికి ప్రయత్నించాడు. తత్ఫలితంగా పారిజాతానికి తన తోబుట్టువు దొరికాడు. దూరంగా ఉన్న అతను వీరి మంచిచెడ్డలు చూస్తూ కొడుకుగా అన్నగా బాధ్యత స్వీకరించాడు.

అయితే తండ్రి ఉన్నంత కాలం కష్టం తెలియకుండా పెరిగిన పారిజాతం ఆయన పోగానే చిక్కుల్లో పడింది. అంతకుముందు భయానికో భక్తికో దూరంగా ఉన్న తల్లి తాలూకు బంధువులు ఆమెను తమలో కలుపుకోవడానికి, ఆమె సంపద వశం చేసుకోడానికి ప్రయత్నించారు. ఆమె మేనమామ కొడుకు ఒకడు ఆమె తన మరదలు, పెళ్ళాడడం తన హక్కు అంటూ వెంటబడి వేధించడం మొదలుపెట్టాడు. ఈ గొడవల నుండి పారిజాతాన్ని దూరంగా తమవూరు తీసుకు వెళ్ళాడు. కొన్నాళ్ళు అన్న. కాని అక్కడి వారామెను వెలి వేసినట్లు చూడటంతో తిరిగి వచ్చేసి ఇక్కడే టీచరు ఉద్యోగంలో సెటిల్ అయిపోయింది అదివపిల్ల తోడుగా. అన్న ఈమెకు పెళ్ళి చేయాలని ప్రయత్నించగా పల్లెలో చుట్టాలు పడనివ్వకుండా చేశారు. ఒక రకంగా అన్నివైపులా వెలికి గురయి బతుకుతున్న పారిజాతం బతుకులో ప్రవేశించిన నేనూ మరొక విధంగా ఆమెను మోసమే చేశాను. ఆమె దుఃఖంలోకి మరొక సమిధను విసిరాను. అది ఆమెకు నేను చేసిన ఉపకారం.

మనస్సులోని బాధ, శరీరంలో బాధ టైఫాయిడ్‌గా మారి నెల రోజులు పడకపెట్టించాయి. ఈ నెల రోజులూ నా గది నిండా మామ అత్తగారి సేవలు, చిగురుగా పిల్లల మొఖాలు... నన్ను మరింతగా క్రుంగదీశాయి. వీళ్ళు నాకేం అపకారం చేశారని వీళ్ళ జీవితాల్లో కల్లోలం రేపబోయాను! పారిజాతం నాకు కావాలి చాలా చాలా కావాలి. కాని నా చుట్టూ పరుచుకున్న బంధాలు, బాధ్యతలు వీటిని తెంచుకుని పారిపోవడం నాకెలా సాధ్యం? మనసుకు దుఃఖాన్ని అలవాటు చేయడమే మంచిదనిపించింది.

కొంచెం కోలుకున్న సమయంలో గంగరాజు నాకో ఉత్తరం తెచ్చియిచ్చాడు పారిజాతం యిచ్చిందంటూ. మనుష్యుల జీవితాలలో విధి పాత్ర ఎలాంటిదో అర్థమైంది నాకు ఆమె ఉత్తరం చదివాక. ఆమెను కోల్పోతానని నేనెలా భయపడ్డానో, ఆమె కూడా సరిగ్గా అలానే భయపడింది నా గురించి. ఆమె పుట్టుక గురించిన వివరాలు అవీ తెలిస్తే నేను ఎక్కడ తనని ఏవగించుకుంటానో, ఎక్కడ దూరం అవుతానో అని భయపడి ఆమె తన వివరాలను కావాలని దాచానన్నది. నన్ను వదులుకోలేని స్వార్థంతోనే తానాపని చేశానని, తనను క్షమించమనీ వ్రాసిందామె. ప్రసుతానికి కొంతకాలం అన్నగారి వద్ద గడపడానికి వెళ్తున్నానని, తనను క్షమించినట్లయితే, స్టేషన్‌కు రమ్మనీ వ్రాసిందామె. ఎంత చిత్రంగా ఉంది! మేమిద్దరం ఒకేదాని కోసం దొంగాట లాడుతూ తిరిగాం. అందదనే తెలిసిన దాని కోసం మనిషి జయించలేని మనస్సు దానితో పొందే అనుభూతులు వదలూ లేక జీవితాన్ని ఎడాపెడా తంతూ... సత్యం కాని వాటి కోసం, శాశ్వతం కాని వాటి కోసం ఎందుకీ తాపత్రయం మనిషికి? విరక్తిలోంచి జనించే వేదాంతమా యిది!

"నాన్నా! చూడు యీ పూలెంత బాగున్నాయో" వాసన గాలిని పొగడపూలు ఏరుకొచ్చి నా చేతిలో పోసింది పాప.

"అమ్మకియ్యి. దండ గుచ్చి తల్లో పెడుతుంది"


"ఆహాకాదు నాన్నా. ఇవి పెట్టెలో పోసుకుని దాచుకుంటాను. ఆ తర్వాత ఎప్పుడా పెట్టె తీసినా మంచి వాసనేస్తుండట తాతయ్య చెప్పాడు."

కలలకూ, వాస్తవ జీవితానికీ మధ్య కుదరని పరిష్కారంతో సతమతమవుతున్న నాకు పాప మాటలలో జవాబు దొరికింది. మనసు కల్పించే మాయలు వేలాది వెలయినా, అందులో కొన్ని అనుభూతులు, జ్ఞాపకాలు మాత్రం పొగడపూల వంటివి. మనసు పొరల్లో దాచుకోవలసినవి భద్రంగా. పెట్టె తీసినప్పుడల్లా కమ్మని వాసనలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

పూలెండిపోయినా వాసన మిగిలిపోయినట్టు, కాలం కరిగిపోయినా జ్ఞాపకాల సంపుటిలో పారిజాతం పుట కమ్మని పొగడపూల వాసన ✱

ఎక్కడ?

—మల్లిక్






కాదు

"ఆడాళ్ళతో ఏ చెప్పినా కాదు కాదు... అంటారు" విసుగ్గా అన్నాడు జగన్నాధం. జలజతో

"అదేం కాదు" అంది జలజ తక్షణం.

—కె. రాధాకిషన్‌రావు (నకిరేకల్)